# S.K.R. GOVERNMENT DEGREE COLLEGE(WOMEN)
## RAJAMAHENDRAVARAM(Estd.1968)

(Re-Accredited at B+Grade by NAAC, Affiliated to Adikavi Nannayya University)

S.K.R. GOVERNMENT DEGREE COLLEGE(WOMEN)
RAJAMAHENDRAVARAM(Estd.1968)
(Re-Accredited at B+Grade by NAAC, Affiliated to Adikavi Nannayya University)

The college organizes national festivals viz., Republic day, Independence Day, and birth anniversaries of the national leaders, social reformers, and eminent personalities to inculcate moral values and promote national integration. Independence Day and Republic Day are celebrated as National festivals of India. The celebration of Independence Day starts with the hoisting of the flag by the Principal of the college followed by a well-practiced march past by NCC cadets. Patriotic songs praising the greatness of the country as well as sacrifices by national leaders who laid down their lives in achieving independence. The students are given the opportunity to deliver speeches highlighting the development of post independent India. Republic day is also celebrated in a grand manner. The students are getting motivation through the celebrations of national festivals. Birth anniversaries of renowned personalities like Mahatma Gandhi, Dr. S. Radha Krishnan, Dr. B.R. Ambedkar, Dr. A.P.J. Abdul Kalam, and the Iron of India, Sardar Vallabai Patel are celebrated to pay tribute to a lot of spirit among the students. The contributions of these great leaders are commemorated. In connection with these celebrations, Elocution and essay writing competitions are conducted.

PRINCIPAL
S.K.R. Government Degree College (Women)
RAJAMAHENDRAVARAM.
East Godavari Dist., Andhra Pradesh

# 2021-2022

## International yoga day

21.06.2021

Celebrated "INTERNATIONAL YOGA DAY" centrally for all SKRL, RGD, and Arts College cadets at Rajiv Gandhi Degree College. The yoga Master practiced yoga asanas as per yoga day protocol and explained the "Role of Yoga in the Holistic Development of a person". 50 students participated



# 2021-2022 INDEPENDENCE DAY

## మహిళా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి




ఫ్రీడమ్ పార్కులో కళాశాల విద్యార్థినులతో హితకారిణి సమాజం ట్రస్టు సభ్యులు

ప్రకాశ్‌నగర్ (రాజమహేంద్రవరం) ఆగస్టు 7: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల, హితకారిణి సమాజం ట్రస్టు ఆధ్వర్యంలో కోటిపల్లి బస్టాండ్ వద్ద ఫ్రీడం పార్కును సందర్శించి మహిళా స్వతంత్ర సమరయోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి స్వతంత్ర్య సంగ్రామంలో వారి భాగస్వామ్యాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.రాఘవకుమారి హితకారిణి సమాజం ట్రస్టు ఛైర్‌పర్సన్ కాశిబాలమునికుమారి, ట్రస్టు సభ్యులు, ఎన్‌సీసీ ఆఫీసర్ మేజర్ బి.కళ్యాణి, ఎన్‌సీసీ క్యాడెట్స్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.




राष्ट्रीय कैडेट कोर
NATIONAL CADET CORPS
Azadi Ka
Amrit Mahotsav



Conducted “Tributes to Brave Heart Soldiers” Program Combinedly by SKRL&RGD College SKR College Principal, ANO’s and Cadets paid Candle light condolence.






## 2022-2023 Independence Day

# ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం





రాజమహేంద్రవరం: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 77వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి ఆధ్వర్యంలో గత వారం రోజులుగా స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో భాగంగా కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు అంగరంగ వైభవంగా కళాశాలనుతీర్చిదిద్దారు. ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రాఘవ్ కుమారి అధ్యక్షత వహించగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్సార్ రత్నకుమార్ ముఖ్యఅతిథికాగా విశిష్ట అతిథిగా ఎక్స్ కార్పొరేటర్ బొంత శ్రీహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...దేశంలో జాతీయ సెలవుదినంగా స్వాతంత్ర్య దినోత్సవానికి చాలా ప్రాముఖ్యత ఉంది. విముక్తి ఉద్యమాన్ని ముందుకు నడిపించి, చివరికి బ్రిటిష్ పాలన బారి నుండి మన స్వాతంత్ర్యాన్ని అందించిన మన వీర యోధులు చేసిన అపారమైన త్యాగాలకు ఈ రోజు గుర్తుగా పనిచేస్తుంది.ప్రస్తుత భారత జాతీయ పతాకాన్ని రూపొందించిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త మరియు స్వాతంత్ర్య సమరయోధుడు అయిన పింగళి వెంకయ్యకు చెందుతుంది. ఆగస్టు 15, 1947 చారిత్రాత్మకమైన రోజున, ఢిల్లీలోని ఎర్రకోటలోని లాహోరీ గేట్ వద్ద సగర్వంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ.మన జాతీయ జెండా యొక్క త్రివర్ణ కూర్పు లోతైన ప్రతీకలను కలిగి ఉంది.మన జాతీయ పతాకం మధ్యలో ఉన్న,అశోక్ చక్రం దాని స్థానంలో ఉంది, ఇది శాశ్వతమైన జీవిత చక్రాన్ని సూచిస్తుందని %--% ఇది మన ప్రజల శాశ్వతమైన స్ఫూర్తికి పదునైన ప్రతిబింబమని,స్వాతంత్ర్య దినోత్సవం ఈ చిహ్నాలకు మరియు మన స్వేచ్ఛ కోసం పోరాడిన వారి వారసత్వానికి నివాళులర్పించే క్షణం. ధైర్యం, ఐక్యత, శాంతి మరియు పురోగమనం యొక్క విలువలను నిలబెట్టడానికి మా నిబద్ధతను పునరుద్ధరించడానికి ఇది ఒక రోజు, వారి త్యాగాలను రాబోయే తరాలకు గుర్తుంచుకునేలా మరియు గౌరవించేలా చూసుకోవాలని తెలియజేశారు. తదనంతరం వైస్ ప్రిన్సిపల్ కెఎస్ రత్నకుమార్ మాట్లాడుతూ పవిత్ర మత గ్రంథాలలో దాగి ఉన్న దేశభక్తిని వారి త్యాగఫలంలో దాగివున్న రహస్యాన్ని వాటి ద్వారా విద్యార్థినిలు అనుసరించాల్సిన విధానాన్ని తెలియజేశారు. తదనంతరం ఐక్యూ ఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.అనురాధ సూర్యకుమారి విద్యార్థినులకు స్వాతంత్ర్య దినోత్సవ గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ కోఆర్డినేటర్ సిహెచ్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, మరియు సభ్యులు,ఎన్ సిసి అధికారిని పి ఎ ప్రియ రంజని, ఎన్ ఎస్ ఎస్ అధికారినులు, కళాశాల పిడి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

---

# ఎస్‌కెఆర్ కాలేజీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**జన ప్రతిధ్వని / రాజమహేంద్రవరం**



శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 77వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి ఆధ్వర్యంలో గత వారం రోజులుగా స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో బాగంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు అంగరంగ వైభవంగా కళాశాలనుతీర్చిదిద్దారు. ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రాఘవ్ కుమారి అధ్యక్షత వహించగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్సార్ రత్నకుమార్ ముఖ్యఅతిథికాగా విశిష్ట అతిథిగా ఎక్స్ కార్పొరేటర్ బొంత శ్రీహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్ కెఎస్ రత్నకుమార్ మాట్లాడారు. స్టూడెంట్ యూనియన్ కోఆర్డినేటర్ సిహెచ్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, మరియు సభ్యులు,ఎన్ సిసి అధికారిని పి ఎ ప్రియ రంజని, ఎన్ ఎస్ ఎస్ అధికారినులు, కళాశాల పిడి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 2022-2023 Republic Day Celebrations

## శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుక

రాజమహేంద్రవరం: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 74వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి జండాఎగరవేసి,గౌరవ వందనాన్ని స్వీకరించి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశ స్వాతంత్య్ర దినోత్సవానికి గణతంత్ర దినోత్సవానికి గల మధ్య తారతమ్యాన్ని తెలియజేశారు మరియు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని, అనేక దేశాల నుంచి ఎన్నో విషయాలను క్రోడీకరించి తనలో ఇముడ్చుకున్న ఒక రాతప్రతని, అలాంటి మహోన్నతశాసనంలో హక్కులు, స్వేచ్ఛలు కల్పించబడ్డాయని ఇదంతా ఆనాటి రాజ్యాంగ నిర్మాతల కృషని కొనియాడారు. తదుపరి రాజనీతి శాస్త్ర విభాగాధిపతి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ బి.విజయభారత లక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారత ప్రజలందరి ఆశయాలకు అనుగుణంగా ప్రజలందరి ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా రచించబడిందని దేశానికి జనవరి 26,1950 సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించిందని ప్రసంగించారు. తదుపరి కళాశాలలో సుదీర్ఘంపాటు వాణిజ్యశాఖాధిపతిగాను, అధ్యాపకురాలుగాను, ఎన్ సిసి ఆఫీసర్ గాను సేవలందించిన డాక్టర్ మేజర్ బి.కళ్యాణి ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాఘవకుమారి,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సత్కరించారు. ఆమె చేసిన



సేవలను వాణిజ్య విభాగాధిపతి మరియు స్టూడెంట్ యూనియన్ మెంబర్ రామారావు చౌదరి చదివి వినిపించారు. తదనంతరం ఎన్ సిసి క్యాడేట్స్ కి ప్రిన్సిపాల్ గారి చేతుల మీదుగా మరియు ఎన్ సిసి ఆఫీసర్ కళ్యాణిచేతుల మీదుగా మెడల్స్ అందించారు. కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్ కృష్ణ గారు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి మరియు విద్యార్థినులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్టూడెంట్స్ యూనియన్ మెంబెర్స్ సిహెచ్ శ్రీనివాసరావు, నీరజ, రామారావు చౌదరి,శ్రీదేవి,కుసుమ,చక్రి,దివ్య వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

INVITATION



**S.K.R. GOVERNMENT DEGREE COLLEGE (W)**

Re- Accredited by NAAC at 'B+' level

RAJAMAHENDRAVARAM – 533103

## 74th REPUBLIC DAY CELEBRATIONS

You are cordially invited to attend the 74th Republic Day celebrations on 26-01-2023, Thursday at 8:00 a.m in the college premises

Unfurling the national flag

by

**Dr. P. RAGHAVA KUMARI**, M.Sc., B.Ed., M Phil., Ph.D.

Principal, S.K.R.G.D.C(W), Rajamahendravaram

Invited by the

STAFF ADVISORS & STUDENTS' UNION

Dr.Ch.V.V. Srinivas M.Sc., Ph D.
Dr.K.Neeraja M.A, M.Phil., Ph D.
Sri.K.Ramarao Chowdary M.Com., B.Ed., MBA
Smt.M.Sri Devi M.Sc., B.Ed., (Ph D)
Smt.K.Kusuma Kameswari M.A., M.Phil.,
Sri.M.Srinivasa Chakravarthi M.Sc, B.Ed.,
Kum.G.Divya Sree M.Sc.,

PRESIDENT: Kum.N.Mohana Priya
VICE PRESIDENT: Kum. Ch.Swarna Noble
SECRETARY: Kum. D.Deepika
JOINT SECRETARY-1: Kum. G.Saivalli Pavani
JOINT SECRETARY-2: Kum.M.Swarna Latha
CULTURAL SECRETARY: Kum. Y.Bhuvaneswari
SPORTS SECRETARY: Kum. M.Latha Sri P. G
SECRETARY: Kum.P.Sai Sushma Sri



Happy Republic Day






# ఢిల్లీ గణతంత్ర దివస్‌కి భువనేశ్వరి

జన ప్రతిధ్వని / రాజమహేంద్రవరం

ఇటీవల గుజరాత్ లో జరిగిన ప్రీ రిపబ్లిక్ డే సెలక్షన్స్ శిబిరానికి హాజరైన అన్ని రాష్ట్రాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లలో 2023 జనవరి 26వ తేదీన ఢిల్లీలో జరగబోవు రిపబ్లిక్ డే దినోత్సవ పెరేడ్‌కి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని వై. భువనేశ్వరి సెలెక్ట్ అయిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాఘవ కుమారి తెలియజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల అన్నింటిలో సెలెక్ట్ అయిన ఒకే ఒక వలంటీర్ కావడం ఆ ఒక్కరూ తమ కళాశాలకు చెందిన విద్యార్థిని కావడం గర్వకారణమని హర్షం వెలిబుచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ 2వ యూనిట్ అధికారిని వి.ఉమా జ్యోతి మాట్లాడుతూ ఢిల్లీ గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొనడం అనే లక్ష్యాన్ని ఎన్ఎస్ఎస్ లో ప్రవేశించిన ప్రతి వలంటీరు కలిగి ఉంటారని అయితే ఆ లక్ష్యసాధనలో గమ్యాన్ని చేరుకోవడం చాలా కష్టతరమైన దని, డ్రిల్,సాంస్కృతిక నైపుణ్యాలు,ఎన్ఎస్ఎస్ పరిజ్ఞానాన్ని పరిగణలోనికి తీసుకుని చాలా వడపోత తర్వాత ఈ సెలక్షన్స్ జరుగుతాయని తెలియజేశారు.తనను ఆర్థికంగా, హార్దికంగా ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపల్ గారికి అధికారులు ఎమ్.కాస్మా,వి. ఉమాజ్యోతి, ఇ.కీర్తి మరియు ఎన్ఎస్ఎస్ కమిటీ మెంబర్స్ వెంకాయమ్మ, వీరలక్ష్మి,సుధారాణి,విజయలక్ష్మి, ఠాగూర్ ,చిన్నిబాబు, ప్రియాంక, దివ్య, ప్రసన్న,డాక్టర్ కె. నీరజ,డాక్టర్ మేజర్ బి.కళ్యాణి తదితర స్టాఫ్ కు కృతజ్ఞతలు తెలియజేసింది.కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సి.హెచ్ కృష్ణ గారు మరియు గౌరవ ప్రధాని మరియు రాష్ట్రపతి గార్ల తో కలిసి తేనేటి విందులో పాల్గొనే సువర్ణ అవకాశాన్ని పొందిన భువనేశ్వరుని ప్రత్యేకంగా అభినందించారు.



# Birth Anniversary of Dr.A.P.J.Abdul Kalam

**15-10-2022**



# BIRTH ANNIVERSARY OF BAPU



# DR.B.R.AMBEDKAR VARDHAMTHI

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో_

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



రాజమహేంద్రవరం: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి మాట్లాడుతూ ఆర్థిక శాస్త్రవేత్త, సంఘసంస్కర్త రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన పై కృషి చేశారని,ఆయన కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించారని,న్యాయ, సామాజిక,ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను మరణానంతరం భారత ప్రభుత్వం ప్రకటించిందని, 2012లో ది హిస్టరీ ఛానల్ అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో మొదటి స్థానంలో ఎంపికయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్ కృష్ణ గారు అభినందించారు.



## ఎస్‌కెఆర్‌లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

జన ప్రతిధ్వని / రాజమహేంద్రవరం

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి మాట్లాడుతూ ఆర్థిక శాస్త్రవేత్త, సంఘసంస్కర్త రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన పై కృషి చేశారని ఆయన కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించారని,న్యాయ, సామాజిక,ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను మరణానంతరం భారత ప్రభుత్వం ప్రకటించిందని, 2012లో ది హిస్టరీ ఛానల్ అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో మొదటి స్థానంలో ఎంపికయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్ కృష్ణ అభినందించారు.

## BIRTH ANNIVERSARY OF KANDUKURI RAJYALAKSHMI GARU



## BIRTH ANNIVERSARY OF JAWAHARLAL NEHRU GARU

## 14-11-2022



**శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు**

రాజమహేంద్రవరం: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి ఆధ్వర్యంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాఘవ కుమారి మాట్లాడుతూ భారత తొలి ప్రధాని నెహ్రూ గారు దేశంలో ప్రజాస్వామ్య పరిపాలనకు శ్రీకారం చుట్టారని తండ్రి ప్రేరణతో బాపు పిలుపునందుకుని స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారని, 17 సంవత్సరాలు జైల్లోనే గడిపిన దేశభక్తుడని, పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేసి పంచవర్ష ప్రణాళికలతో దేశ ప్రగతికి



చేశారు. అనంతరం నెహ్రూ దేశభక్తి అనే అంశంపై హిస్టరీ డిపార్ట్మెంట్ విభాగాధిపతి శ్రీమతి ఎం. వెంకాయమ్మ నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వ పోటీలలోని విజేతలకు బహుమతి ప్రదానం గావించారు.విజేతలను, హిస్టరీ డిపార్ట్మెంట్ అధిపతిని కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్

**SARDAR VALLABHBHAHI PATEL BIRTH ANNIVERSARY**

**31-10-2022**

# కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో జాతీయ సమైక్యత దినోత్సవం



రాజమహేంద్రవరం: ఉక్కుమనిషి భారత దేశపు తొలి ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతిని పురస్కరించుకుని శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి గారి ఆధ్వర్యంలో రాజనీతి శాస్త్ర విభాగం తరపున జాతీయ ఐక్యత దివాస్ ఏర్పాటు చేశారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలను అలంకరించిన అనంతరం ప్రసంగిస్తూ మొక్కవోని సంకల్ప బలం కలిగి ఆలోచనల్లో అగ్గిపిడుగు వంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ తన రాజనీతజ్ఞతను ప్రదర్శించి సంస్థలను భారతదేశంలో విలీనం చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముక్కుసూటిగా, నిజాయితీగా, నిర్భయంగా పట్టుదలతో జీవితంలో ముందుకు సాగాలని సందేశమిచారు.అనంతరం విద్యార్థినిలచే, స్టాఫ్ చే యూనిటీ డే ప్రతిజ్ఞను చేయించారు.

ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఐక్యూ ఎసి కోఆర్డినేటర్ బి.విజయభారత లక్ష్మి , డాక్టర్ బి.అనురాధ సూర్యకుమారి, తదితరులు పాల్గొన్నారు

The Department of English conducted Azadi Ka Amrit Mahostav Rally along withBVP and distributed National Flags.



## Dr.B.R.AMBEDKAR DEATH ANNIVERSARY



# ఎస్‌కెఆర్‌లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

జన ప్రతిధ్వని / రాజమహేంద్రవరం

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి మాట్లాడుతూ ఆర్థిక శాస్త్రవేత్త, సంఘసంస్కర్త రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన పై కృషి చేశారని ఆయన కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) చట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించారని,న్యాయ, సామాజిక,ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను మరణానంతరం భారత ప్రభుత్వం ప్రకటించిందని, 2012లో ది హిస్టరీ ఛానల్ అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో మొదటి స్థానంలో ఎంపికయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్ కృష్ణ అభినందించారు.

## Smt.KANDUKURI RAJYALAKSHMAMMA BIRTH ANNIVERSARY

# రాజ్యలక్ష్మి మహిళా కళాశాలలో కందుకూరి 175వ జయంతి వేడుకలు

**రాజమహేంద్రవరం, న్యూస్ ఉదయం:** శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జనహితుడు, సంఘసంస్కర్త వీరేశలింగం పంతులు గ 175వ జయంతిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవకుమారి ఆధ్వర్యంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న కందుకూరి దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవకుమారి మాట్లాడుతూ మహిళలకు గుర్తింపు లేని కాలంలో బాలిక విద్యను ప్రోత్సహించి,ముక్కుపచ్చలారని చిన్నారులకు కాటికి కాళ్లు చాచిన వృద్ధుడికి ముడిపెట్టి బాలికల భవితను చిదిమేసే అనాచారం రాజ్యమేలుతున్న తరుణంలో ఆ అమానుష్య ఉదంతాలను కళ్ళారా చూసిన కందుకూరి స్నేహితుల సహకారంతో సంఘసంస్కరణకు శ్రీకారంచుట్టారని తెలిపారు..1878లో మన రాజమహేంద్రవరంలో సంఘసంస్కరణ సమాజం స్థాపించారు.1880లో చల్లపల్లి బాపయ్య,బసవరాజు గవర్రాజు సహకారంతో వితంతు పునర్వివాహ సంఘం ప్రారంభించి





తన జీవితాన్నే దారాదత్తం చేసిన మహానుభావుడు జన్మదిన కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. తదనంతరం కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు వీరేశలింగం దంపతుల సమాధుల వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరేశలింగం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్ కృష్ణ అభినందించారు.

## Dr.B.R.AMBEDKAR BIRTH ANNIVERSARY





### ఎస్‌కెఆర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

జన ప్రతిధ్వని / రాజమహేంద్రవరం

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్132వ జయంతి వేడుకలు రాజమహేంద్రవరం: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు మరియు సభ్యులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్,అధికారులు, సభ్యులు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్ కృష్ణ అభినందించారు.

# శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

రాజమహేంద్రవరం: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టినరోజును సమానత్వ దినోత్సవంగా పిలుస్తారని,స్వతంత్ర భారతావనిలో మానవ హక్కుల కోసం పోరాడిన యోధుడిగా అందరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారని,ఆయన ప్రపంచ మేధావిగా కొనియాడ పడుతున్నారని,ఒక భారతీయ న్యాయ నిపుణుడిగా, ఆర్థికవేత్తగా సంఘసంస్కర్తగా మరియు న్యాయశాఖ మంత్రిగా ఎనలేని సేవలు అందించారని కాంచే విశ్వవిద్యాలయంలో ఎల్ఫిన్ స్టోన్ కళాశాల నుండి పట్టభద్రుడయ్యారని కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో అర్థశాస్త్రాన్ని అభ్యసించి వరుసగా 1923,1927లో డాక్టరేట్స్ అందుకున్నారని 1990లో ఆయన మరణాంతరం భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ప్రదానం చేయబడిందని రాష్ట్రపతి,



ప్రధానమంత్రి మరియు ప్రధాన రాజకీయ పార్టీలు న్యూఢిల్లీలోని భారత పార్లమెంటు వద్ద అంబేద్కర్ జయంతిని నిర్వహించడంఆనవాయితీ. సుమారు 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో సహితం అంబేద్కర్ జయంతిని సెలవుదినంగా ప్రకటించబడిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు మరియు సభ్యులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్,అధికారులు, సభ్యులు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్ కృష్ణ అభినందించారు.

**Sri.KANDUKURI VEERESALINGAM PANTHULU DEATH ANNIVERSARY**

# కందుకూరికి నివాళి



రాజమహేంద్రవరం, మే 28, ఈవేళ న్యూస్: సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు 102 వ వర్ధంతి సందర్భంగా శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ఆనందాగార్డెన్ లోని కందుకూరి సమాధికి ప్రిన్సిపల్ డి.పద్మావతి దంపతులు, అధ్యాపకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.రాఘవకుమారి,జి.విజయభారతి,మేజర్ డాక్టర్ బి.కళ్యాణి,డాక్టర్ అనురాధ, సూర్య కుమారి, ఎం.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**Smt.KANDUKURI RAJYALAKSHMAMMA BIRTH ANNIVERSARY**

# కందుకూరి రాజ్యలక్ష్మి

( నవంబర్ 5 జయంతి)



ప్రముఖ సంఘసంస్కర్త,యుగపురుషుడు, నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం గారి భార్య రాజ్యలక్ష్మి. ఈమెకూడా గొప్ప సంఘసంస్కర్త. భర్త అడుగుజాడలలో పయనిస్తూ తన దృష్టి మొత్తం సమాజసేవమీద పెట్టి చివరివరకు భర్తనే అనుసరించింది. కందుకూరి రాజ్యలక్ష్మి గోదావరి తీరంలోని ఒక సంప్రదాయ కుటుంబంలో పుట్టింది. చిన్నతనంలోనే తల్లిని కోల్పోవటంతో మేనమామ ఇంటిలో పెరిగింది. ఆడవాళ్ళు బయటకు రాని ఆ రోజుల్లోనే బడికి వెళ్ళి విద్య నేర్చుకుంది. ఈమెకు 1860 సంవత్సరంలో 9 ఏళ్ళ వయసులో 13 సంవత్సరాల వీరేశలింగం గారితో వివాహం అయింది. రాజమహేంద్రనగరంలో 1881 డిసెంబర్ లో ఈ దంపతులు ఒక వితంతువుకి వివాహం జరిపిస్తారు. రాజమహేంద్రనగరమంతా ఈ వివాహాన్ని వ్యతిరేకిస్తుంది. కానీ కందుకూరి రాజ్యలక్ష్మి ఒక్కతే తన భర్తకు బాసటగా నిలుస్తుంది.గోదావరి నదికి వెళ్ళి ఒక్కామే బిందెలతో నీళ్ళు మోసి వంటలు చేసింది.భర్తవెంట నిలచి వితంతు వివాహంలో అక్షింతలు వేసిన ముత్తయిదువుగా చరిత్రలో నిలచిపోయింది.

తరువాత తన ఇంటిని విద్యాలయంగా మార్చింది. వితంతు శరణాలయానికి సహకరించింది. మహిళలకు మధ్యాహ్నం పాఠాలు చెప్పేది. వంచించబడిన యువతులకు తన ఇంటిలో ఆశ్రయం ఇచ్చింది. అనాథ పిల్లల ఆశ్రయంగా తన ఇంటిని తీర్చిదిద్దింది. రోడ్డుమీద అనారోగ్యంతో పడిపోయిన వ్యక్తిని ఆదరించి తన ఇంటికి తీసుకువచ్చి వైద్యసేవలు ఏర్పాటు చేసింది. తాను విగ్రహారాధనను వదలి స్త్రీలకొరకు ప్రార్థనా మందిరాలను ఏర్పాటు చేసింది. సంఘ సంస్కరణలో,మహిళల కోసం నిర్వహించిన పత్రికల విషయంలో,రచనల విషయంలో భర్తకు పూర్తి సహకారాన్ని అందించింది. ఆమె పేరుమీద శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాలలు రాజమహేంద్రవరంలో నడుస్తూ ఎంతోమందికి విద్యా దానం చేస్తున్నాయి. శక్తివంతమైన మహిళగా సంఘ సంస్కరణ లో తనదైన పాత్రను పోషించి భర్త కందుకూరి వీరేశలింగం గారికి సహకారాన్ని అందించి సమాజ చైతన్యానికి పాటుపడిన ఆమెకి ఘన నివాళిని అర్పిస్తూ నన్నయ్యవారి అక్షర నీరాజనాలు సమర్పిస్తోంది.

# కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఘనంగా కందుకూరి రాజ్యలక్ష్మి జయంతి వేడుకలు



రాజమహేంద్రవరం: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో రాజ్యలక్ష్మి గారి జయంతి సంబరాలు అంబరానంటాయి.సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాఘవకుమారి కీలకోపన్యాసం చేస్తూ విద్యార్థినులు పలు ఉదాహరణలతో విద్యార్జన అనే లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించమని ప్రబోధించారు. సభకు విచ్చేసిన కళాశాల ప్రత్యేకాధికారి ఆర్ జెడి డాక్టర్ సి.హెచ్ కృష్ణ ప్రసంగిస్తూ నాటి రోజుల్లోనే సంఘసంస్కరణలకు పునాది వేసిన కందుకూరి దంపతుల ఘనతతో ప్రారంభించి నేటి ప్రముఖ కంపెనీల సీఈఓల మహిళా సాధికారతను స్ఫూర్తిగా తీసుకోమని సందేశం ఇచ్చారు. గౌరవ అతిథిగా విచ్చేసిన మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కె.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ సివిల్స్ కి ఎంపిక కావడానికి తనకు అందత్వం అడ్డు రాలేదని, ఆంగ్లం ఆసక్తిగా ఎలా అభ్యసించవచ్చునో ఉన్నత స్థితికి చేరడానికి లక్ష్యసాధన దిశగా ఎలా పయనించాలో స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన డాక్టర్ జయప్రద కందుకూరి దంపతుల సంస్కరణల వైశిష్ట్యాన్ని వివరిస్తూ భారతదేశంలోనే యుగదృష్టగా ఎలా నిలిచి నేటికిని ఆదర్శప్రాయుడని తెలియపరిచారు. మరియు ఫోర్త్ వార్డ్ మాజీ కార్పొరేటర్ బి.వి.వి శ్రీహరి రావు డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశించిన విద్యార్థినిలకు ప్రవర్తన నియమావళి వివరించారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు శాస్త్రీయ జానపద నృత్యాలు సభికులను అలరించాయి.అత్యంత ఘనంగా జరిగిన వేడుకలను స్టూడెంట్ యూనియన్ సభ్యులు డాక్టర్ ఎం. సునీత, డాక్టర్ కె. నీరజ కె.రామారావు చౌదరి,ఎం. శ్రీదేవి,కె.కుసుమ కామేశ్వరి,ఎం.ఎస్ చక్రవర్తి జి. దివ్యశ్రీ నిర్వహించారు.

**Dr.A.P.J.ABDUL KALAM DEATH ANNIVERSARY**

# కందుకూరి రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాలలో డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి సభ

రాజమండ్రి: ప్రకాష్ నగర్: "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా ప్రఖ్యాతి వహించిన, భారతదేశ 11వ రాష్ట్రపతి అయిన భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా..శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాఘవ కుమారి గారు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు వి.ఉమా జ్యోతి , ఎం.కాస్మా , కె .చిన్ని బాబు మరియు వలంటీర్లు ,టీచింగ్ స్టాఫ్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాఘవ కుమారి గారు మాట్లాడుతూ.."ఎక్కడో రామేశ్వరంలో డైలీ పేపర్లు వేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించి,దేశం గర్వించదగ్గ సైంటిస్ట్ గా, టీచర్ గా, రాష్ట్రపతి గా ఎదిగిన కలాం గారు కష్టపడి పైకొచ్చిన విజేత అని, సమాజ హితాన్ని కోరుకున్న మహనీయుడని,ఈయన జీవిత చరిత్రను కళాశాల గ్రంథాలయంలో చదివి ఆకలింపు చేసుకోవాలని,



విద్యార్థినులకు కలం గారి జీవితాన్ని తెలిపే "వింగ్స్ ఆఫ్ ఫైర్" పుస్తకంలోని ప్రేరణాత్మక ఘట్టాలను వివరించవలసిన కర్తవ్యాన్ని టీచింగ్ స్టాఫ్ కు తెలియజేశారు.

## GURAJADA APPARAO BIRTH ANNIVERSARY

# ఘనంగా గురజాడ జయంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గురజాడ అప్పారావు జయంతని శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి అధ్యక్షత వహించి మాట్లాడారు. వాడుక భాష కోసం కృషి చేసిన గురజాడ అప్పారావు కషి శ్లాఘనీయమన్నారు. ఐక్యూ ఎసి కో-ఆర్డినేటర్ బి.విజయభారతిలక్ష్మి మాట్లాడుతూ దేశమంటే మట్టికాదోయ్ మనుషులోయ్ అని స్ఫూర్తి నింపిన గురజాడ చిరస్మరణీయులన్నారు. తెలుగు విభాగాధిపతి కుసుమకామేశ్వరి కన్యాశుల్కం నాటకంలోని పలు ఘట్టాలను వివరించారు. విద్యార్థినులు గురజాడ రాసిన పాటలు పాడి ఆలపించారు. తెలుగు అధ్యాపకులు కెవిఎస్.అన్నపూర్ణదేవి, పి.విజయలక్ష్మి, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.అనురాధసూర్యకుమారి పాల్గొన్నారు. **తాళ్లపూడి** మండలం పెద్దేవం ఉన్నత పాఠశాలలో హెచ్ఎం క్షేమకుమార్ ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయుడు జామి సత్యనారాయణ గురజాడ జయంతిని నిర్వహించారు. విద్యార్థుల వేసిన గురజాడ కాలంనాటి వ్యక్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.



**ఎస్కెఆర్ కళాశాలలో నిర్వహించిన గురజాడ జయంతిలో పాల్గొన్న అధ్యాపకులు**

## Dr.A.P.J.ABDUL KALAM BIRTH ANNIVERSARY

# శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో అబ్దుల్ కలాం జన్మదిన మహోత్సవం

రాజమండ్రి: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏపీజే అబ్దుల్ కలాం పుట్టినరోజు ఘనంగా ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ వారిచే నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ఎలోక్యూషన్ కండక్ట్ చేయడం జరిగింది.

దీనిలో అనేక మంది విద్యార్థినులు పాల్గొనగా వారిలో నుండి కొంతమందిని సెలెక్ట్ చేసి బహుమతులను కళాశాల ప్రత్యేక అధికారి మరియు ఆర్ జె డి సిహెచ్ కృష్ణ గారు, కళాశాల ప్రన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి చేతులమీదగా బహుమతులను అందించారు. ప్రత్యేకాధికారి, ఇంగ్లిష్ డిపార్ట్ మెంట్ వారిని,విద్యార్థినులను అభినందిస్తూ " ఇటువంటి బెస్ట్ ప్రాక్టీసెస్ విద్యార్థినుల భవిష్యత్ ను ఉన్నతంగా రూపుదిద్దుతాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి



మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారి జీవితాన్ని ఆయన అంచెలంచెలుగా ఎదిగిన పోరాట పటిమను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లిష్ విభాగాధిపతి డాక్టర్ బి. అనూరాధ సూర్యకుమారి, పి ఎస్ ఎస్ ఎన్ దుర్గా ప్రసాద్,చిన్నిబాబు, జె ఆర్ ఠాగూర్,బి. జానకి మరియు ఎన్ ఎస్ ఎస్ అధికారులు వి.ఉమాజ్యోతి, ఎం.కాస్మ, ఇ. కీర్తి పాల్గొన్నారు.